# ఫెర్టిలైజర్ దుకాణాలలో ఆకస్మిక తనిఖీలు



**వలిగొండ వాస్తవం న్యూస్:**
మండల పరిధిలోని విత్తన ఫెర్టిలైజర్ దుకాణాలలో జిల్లా విత్తన స్క్వాడ్ బృందం ఆకస్మికంగా తనిఖీలు చేపట్టరు. ఇట్టి తనిఖీలలో భాగంగా ఆయా దుకాణాలలో విత్తనాలను పరిశీలించి రిజిస్టర్లను తనిఖీ చేసరు. తదుపరి దుకాణ యజమానులకు నకిలీ విత్తనాలను అమ్మితే పిడి యాక్ట్ చట్టం కింద చట్ట ప్రకారం పర్యావసనాలు ఎదుర్కోవలసి ఉంటుందని హెచ్చరించారు అదేవిధంగా రైతు సోదరులు విత్తనాలను లైసెన్సు ఉన్నటువంటి డీలర్ల వద్ద మాత్రమే కొనుగోలు చేసి రసీదును పంటకాలం పూర్తయ్యేంతవరకు భద్రపరచుకోవాలని రైతులకు సూచించరు ఇట్టి తనిఖీలలో ఏ డి ఏ నీలిమ , ఎంఏఓ పద్మ ఎంఏవో అంజని దేవి ఆయా దుకాణ యజమానులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



**వలిగొండ : వాస్తవం న్యూస్**
మండలంలోనిటేకులసోమారంలో గురువారం ఎస్సీ సబ్ ప్లాన్ నిధుల నుండి మంజూరు అయిన 15 లక్షల రూపాయల వ్యయంతో నిర్మించనున్న సిసి రోడ్డు నిర్మాణపనులను తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి కసుభా శ్రీనివాస్ రావు పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చేగూరి బిక్షపతి, మాజీ ఎంపీటీసీ రేఖల ప్రభాకర్ గౌడ్, చేగురి మల్లేష్, నారగోని పాండు, చేగోరి యాదయ్య, జిల్లెల్ల మల్లారెడ్డి, చేగురి మోహన్, చేగూరి బాలకృష్ణ,బొల్లెపల్లి వినయ్, ఏసూరి మల్లేష్, ఏసూరి ఐలయ్య, చేగురి అంజి, చేగురి ప్రవీణ్, చేగురి సురేష్, చేగూరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ రహిత సమాజం నిర్మిస్తాం




**వాస్తవం న్యూస్ ఆందోల్**
డ్రగ్స్ రహిత సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేస్తామని విద్యార్థులచే ప్రతిజ్ఞ చేయించారు. జోగిపేట సీఐ ఎస్ఐ పోలీసుల ఆధ్వర్యంలో విద్యార్థులచే ర్యాలీ నిర్వహించారు. అనంతరం పట్టణంలోని హనుమాన్ చౌరస్తా వద్ద విద్యార్థులచే మానవహారం ఏర్పాటు చేసి వారిచే పోలీసులు డ్రెస్ జోలికి వెళ్ళమని మిగతా వారిని కూడా వెళ్లనివ్వమని డ్రగ్సర్హిత సమాజాన్ని నిర్మించినందుకు ప్రతి ఒక్కరూ పాటుపడతామని ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో సిఐ అనిల్ కుమార్ ఎస్ఐ పాండు జోగిపేట పోలీసులు పాల్గొన్నారు.

# పేరుకేమో ఆయుర్వేదిక వైద్యశాల



**వలిగొండ వాస్తవం న్యూస్:**
సిబ్బంది మాత్రం వేరే మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మండలంలోని వర్కట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆయుర్వేదిక కేంద్రాన్ని కేటాయించరు ఇక్కడ పనిచేస్తున్నటువంటి డాక్టర్ సబిత , ఫార్మసిస్ట్ రేణుక, అటెండర్ అబ్దుల్ అక్రమ్ లను బోనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి డిప్యూటేషన్ పైన పంపించరు ముగ్గురు వర్కట్పల్లి ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది గా నమోదవుతూ భువనగిరి మండలంలోని బొల్లెపల్లి గ్రామానికి ఆరోగ్య కేంద్రంలో పని చేస్తున్నారు. వర్కట్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఆయుర్వేదిక కేంద్రానికి విచ్చేసిన రోగులకు డాక్టర్లు, సిబ్బంది లేక తెరుచుకొని డోర్లు,ఖాళీ కుర్చీలు దర్శనమిస్తున్నాయి. సిబ్బంది ఆర్ ఎం స్థాయిలో రికమండేషన్ చేయించుకొని వేరే మండలానికి డిప్టేషన్ పైన వెళ్లరు బిజెపి గ్రామ బూత్ అధ్యక్షుడు మండల అధ్యక్షుడు ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి అక్కడ ఉన్న సిబ్బందిని అడిగి



తెలుసుకుని వెంటనే ఇట్టి విషయాన్ని బిజెపి వలిగొండ మండల పార్టీ అధ్యక్షులు బోళ్ల సుదర్శన్ పత్రికాముఖంగా తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ పేద ప్రజలకు ఆయుర్వేదిక వైద్యం సులవతరం చేయడం కోసం ఎంపిక చేయబడిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఆయుర్వేదిక కేంద్రాలు ఏర్పాటు చేశారు. కానీ ఇక్కడ ఉద్యోగం పొంది, వేరే మండలంలో డిప్టేషన్ పైన పనిచేయడం సరికాదని వారు డిఎంహెచ్ఓ కి తెలియజేశారు తక్షణమే డీఎంహెచ్వో స్పందించి డిప్టేషన్ పైన వెళ్లి నటువంటి ఉద్యోగులను తిరిగి పోస్టింగ్ ఉన్న చోటికి పంపించాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ వలిగొండ మండల శాఖ, మరియు గ్రామ శాఖల ఆధ్వర్యంలో డీఎంహెచ్వో కార్యాలయం ముట్టడి చేస్తామని, అక్కడ కూడా న్యాయం జరగకుంటే కలెక్టర్ కార్యాలయం ముందట ధర్నా చేస్తామని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి కొప్పుల యాది రెడ్డి మాజీ మండలాధ్యక్షుడు నాగవెల్లి సుధాకర్ గౌడ్ ,మండల ప్రధాన కార్యదర్శి లోడే లింగస్వామి గౌడ్ బూత్ అధ్యక్షులు రాజేశ్వర చారి, శ్రీశైలం, కార్యకర్తలు స్వామి, కుమారస్వామి, సాగర్, శ్రీనివాస్, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# జూలై 9న జరిగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**వలిగొండ వాస్తవం న్యూస్ :**
జులై 9 న జరుగనున్న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి తుర్కపెల్లి సురేందర్ అన్నారు. గురువారం సమ్మె నోటీసులు మండలకేంద్రంలోని వివిధ శాఖల అధికారులకు అందజేసి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని,గతంలో బ్రిటిష్ కాలం నాడు కార్మికులు తమ ప్రాణాలను అర్పించి పోరాడి సాధించుకున్న 29 కార్మిక చట్టాలను సవరణ పేరుతో ప్రభుత్వం మారుస్తూ కార్మికుల గొంతు కోసే నాలుగు లేబర్ కోడ్ ల ను తీసుకువచ్చిందని, ఈ లేబర్ కోడ్ ల వల్ల కార్మికులుశ్రమకు తగ్గ వేతనం అడిగే హక్కును కోల్పోతున్నారని అన్నారు. కార్మికులు ప్రాణ త్యాగం చేసి సాధించుకున్న పనిగంటల విధానాన్ని మారుస్తూ 8 గంటల నుండి 12 గంటలకు పెంచుతుంది.దానితో కార్మికుల శ్రమ దోపిడికి ^రవుతు%శీ%దాని అన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్ ల రద్దుకై దేశవ్యాప్తంగా జులై 9న జరిగనున్న సమ్మెలో కార్మికులు పెద్ద సంఖ్యలో



పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు. అనంతరం మండలంలోని గొల్లపెల్లికి చెందిన గ్రామపంచాయతీ వాటర్ మెన్ ఎల్కరాజుల వెంకటేష్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ప్రభుత్వం మృతుని కుటుంబానికి 5 లక్షల ఎక్స్గ్రేషియా అందజేసి వారి కుటుంబాన్ని ఆదుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కొండే నరసింహ, ఎడవెల్లి ఎల్లమయ్య, మధు, లింగస్వామి, స్వామి, లలిత, రేణుక, శ్రీను, సత్తయ్య, రాములు, అంజయ్య పాల్గొన్నారు.

# తంగడపల్లీ గ్రామంలో విద్యార్థులకు పుస్తకాలు,బ్యాగ్‌లు పంపిణీ

**చేసిన భీమ్ భరత్ తంగడపల్లి దాత ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి**

**వాస్తవం చేవెళ్ల**
చేవెళ్ళ మండలం తంగడ పల్లీ గ్రామంలో ప్రభుత్వ పాఠశాల లో ఆయా గ్రామ సీనియర్ నాయకులు దాతలు శ్రీకాంత్ రెడ్డి మరియు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో విధాలుగా ప్రభుత్వ పాఠశాల లో విద్యార్థులకు అంది స్తున్నా.ఇలాంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ మండల విద్యాధికారి , హెడ్ మాస్టర్ , ఎంపీపీఎస్ ప్రధానో పాధ్యాయులు , మరియు ఉపాధ్యాయులు , దాతలు అయిన శ్రీకాంత్ రెడ్డి అభినందిస్తూ కృతజ్ఞతలు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ళ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు పెంట రెడ్డి , మండల విద్యాధికారి పురం దాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గోపాల్ స్కూల్ బ్యాగ్ నోట్ బుక్స్ దాత ఎలిగేటి శ్రీకాంత్ రెడ్డి , తలారం హెచ్ఎం రాజశేఖర్ , గయాస్, శ్రీనివాస్ రెడ్డి ఆసిఫ్ రాజేందర్ రెడ్డి , ఫయాజ్ , రాఘవేందర్ ఉస్మాన్ ఆరిఫ్ , పాఠశాల ఉపాధ్యాయులు, అనసూయ , రామచంద్రయ్య, మోహన్ గ్రామస్తుల, గ్రామ కార్యదర్శి శేఖర్, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూములను రక్షించండి



ఎకరాలకు ఎకరాలు కబ్జాకు గురవుతుంటే రెవిన్యూ అధికారులు చోద్యం చూడడం సరైంది కాదు
ఆక్రమిత ప్రభుత్వ భూమిని రెవిన్యూ వారు స్వాధీన పరుచుకోవాలి
ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి
ఆక్రమిత ప్రభుత్వ భూమిని పరిశీలించిన సిపిఐ, బీఎస్పీ పార్టీల నాయకత్వం

**చర్ల వాస్తవం**

చర్ల మండలంలో ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూములను సిపిఐ, బిఎస్పి పార్టీల నాయకులు పరిశీలించారు, ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర రాష్ట్ర నాయకులు కల్లూరి వెంకటేశ్వర్లు బీఎస్పీ చర్ల మండల అధ్యక్షులు కొండా చరన్ లు మాట్లాడుతూ చర్ల మండలంలో విజయ్ కాలనీ గ్రామం లోని అపోస్టోలిక్ చర్చ్ పరిసర ప్రాంతంలో ఉన్న సర్వే నెంబర్ 117 లోని మూడు ఎకరాల ప్రభుత్వ భూమిని కొందరు కొన్ని పార్టీలను అడ్డం పెట్టుకొని ఆక్రమణకు పాల్పడ్డారని ఇది అత్యంత దారుణమని మండిపడ్డారు పేదల పేరు చెప్పి ప్రభుత్వ భూములను ఆక్రమించి అమ్ముకోవడం ఇటీవల కాలంలో కొంతమంది పార్టీ నాయకులకు చర్లలో పరిపాటిగా మారిందని విమర్శించారు ఎకరాలకు ఎకరాలు ప్రభుత్వ భూములను ఆక్రమిస్తుంటే ఆ ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత ఉన్న రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం చోద్యం చూస్తూ కాలయాపన చేయడం సరైంది కాదని ఈ విధంగా వ్యవహరించడం చర్ల మండల రెవెన్యూ అధికారుల కే సాధ్యమవుతుందని విమర్శించారు పేదల పేరు చెప్పి గుడిసెలు వేయడం అనంతరం గుట్టు సప్పుడు కాకుండా ఆ భూములను అమ్ముకోవడం చర్ల మండలంలో జరుగుతుందని అన్నారు మీడియాలో, పత్రికల్లో విస్తృతంగా ప్రభుత్వ భూమిని ఆక్రమిస్తున్నారని వార్తలు వస్తున్నప్పటికీ రెవిన్యూ అధికారులు ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు నిరుపేదలకు గిరిజనులకు దక్కవలసినటువంటి ప్రభుత్వ భూమిని పార్టీల అండదండలతోటి నాయకులు కబ్జాలు చేస్తున్నారని సొమ్ము చేసుకుంటున్నారని అన్నారు తక్షణమే చర్ల మండల కేంద్రంలోని విజయ కాలనీ గ్రామ పరిసర ప్రాంతంలో ఉన్న సర్వే నెంబర్ 117 లో ఆక్రమణకు గురైన భుత్వం భూమిని రెవెన్యూ ఆర్ స్వాధీన పరచుకోవాలని ఆ ప్రభుత్వం భూమిలో అక్రమంగా నిర్మించిన ఇళ్లను తొలగించాలని ప్రభుత్వ భూమిని ఆక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనియెడల ప్రభుత్వ భూముల రక్షణకై ప్రభుత్వ భూములను ఆక్రమించి అమ్ముకుంటున్న వారిని శిక్షించాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ , బీఎస్పీ ఆధ్వర్యంలో ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు అడ్డగర్ల తాతాజీ బహుజన్ సమాజ్ పార్టీ చర్ల మండలం ప్రధాన కార్యదర్శి సామల ప్రవీణ్ బి ఎస్ పి మండల కార్యదర్శి చెన్న మోహన్ మండల ఈసీ మెంబర్ గుర్రాల విజయ్ మండల కోశాధికారి కొండ కౌశిక్ తదితరులు పాల్గొన్నారు..

# ఎమర్జెన్సీకి 50 ఏళ్లు



ప్రజాస్వామ్య చీకటి రోజులు గుర్తు చేసిన బీజేపీ

**వాస్తవం: వరంగల్**

1975లో విధించిన ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు పూర్తైన నేపథ్యంలో, బీజేపీ పార్టీ ఇవాళ వరంగల్ జిల్లా కార్యాలయంలో ప్రత్యేక సదస్సు నిర్వహించింది. "భారత ప్రజాస్వామ్యంలో చీకటి అధ్యాయం %-% ఎమర్జెన్సీ" అనే అంశంపై జరిగిన ఈ సదస్సులో, ఆ సమయంలో ప్రజాస్వామ్యం మీద జరిగిన దాడులను గుర్తు చేస్తూ, బీజేపీ నేతలు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యల ప్రదీప్ రావు, జిహెచ్ఎంసి మాజీ మేయర్ బండ కార్తీక, మాజీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు పాల్గొన్నారు. 1975 ఎమర్జెన్సీ సమయంలో జరిగిన అరెస్టులు, పత్రికలపై నియంత్రణ, ప్రజల హక్కుల పరాభవం వంటి అంశాలను చాటిచెప్పే ఫోటో ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. అనంతరం, అప్పట్లో జైలు శిక్ష అనుభవించిన భారత సురక్ష సమితి సభ్యులు చిట్టీమల్ల శ్యాంప్రసాద్, చామర్తి ప్రభాకర్ యాదవ్ సహా 20 మందికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. దుగ్యల ప్రదీప్ రావు మాట్లాడుతూ "1975లో న్యాయస్థానం తీర్పుతో ఇందిరా గాంధీ పదవి కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. వెంటనే రాత్రికి రాత్రే ఎమర్జెన్సీ విధించారు. దేశం మొత్తం ఒకరి భయంతో ఊపిరాడని పరిస్థితిని ఎదుర్కొంది. పత్రికల విద్యుత్ నిలిపివేశారు, ప్రజల హక్కులు గల్లంతయ్యాయి."బండ కార్తీక మాట్లాడుతూ "కాంగ్రెస్ ప్రభుత్వం రాజ్యాంగాన్ని తుంచేసి, దేశ ప్రజలను అణిచింది. మీడియాపై సెన్సార్, అరెస్టులు, భయ భీతుల పాలిటిగా మారింది ప్రజాస్వామ్యం. అయినా ఆ సమయంలో ప్రజల తరఫున నిలబడ్డ నాయకుల జ్ఞాపకాన్ని నిలుపుకోవాలి." ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు రత్నం సతీష్ షా, గురుమూర్తి శివకుమార్, బాకం హరిశంకర్, రానా ప్రతాప్, సముద్రాల పరమేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయునికి ఆత్మీయ వీడ్కోలు



**వాస్తవం/మనోహరాబాద్**

మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ కళ్ళకల్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయునిగా పనిచేసిన పురుషోత్తం కరీంనగర్ కు బదిలీ అయిన సందర్భంగా హెడ్మాస్టర్ నర్సింగ్గం ఆధ్వర్యంలో విద్యార్థులంతా కలిసి గురువారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఇందులో భాగంగా విద్యార్థులు ఉపన్యాసాలు,సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పురుషోత్తం కి పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. విద్యార్థుల ఉన్నత చదువు కొరకు పురుషోత్తం చేసిన సేవలను మరవలేమని హెడ్మాస్టర్ నర్సింగ్గం కొనియాడారు. ఈ సందర్భంగా పురుషోత్తం మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు క్రమశిక్షణ అవసరమని,భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి పేరును సాధించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

## నేడు హుస్నాబాద్ పట్టణంలో
# మంత్రుల పర్యటన


**వాస్తవం: హుస్నాబాద్**



హుస్నాబాద్ పట్టణంలో నేడు ఉదయం 11 గంటలకు మంత్రులు పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, పర్యటించనున్నారు. 11.50 కోట్ల రూపాయలతో నూత నంగా నిర్మించిన 50 పడకల మాత శిశు ఆరోగ్య కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 11:30 గంటలకు 82:00 కోట్ల రూపాయలతో 250 పడకల ప్రభుత్వ వైద్యశాల కు శంకుస్థాపన చేస్తారు. మధ్యాహ్నం 12:00 గంటలకు 77:20 కోట్ల రూపాయలతో కొత్తపల్లి - హుస్నాబాద్ వరకు ఉన్న రెండు వరుసల రహదారి ని 4 వరుసల రహదారి గా అభివృద్ధి పరుచుటకు ప్యాకేజీ -2 కు శంకుస్థాపన చేస్తారు. అనంతరం మధ్యాహ్నం 12:30 గంటలకు హుస్నాబాద్ లో జరిగే పబ్లిక్ మీటింగ్ లో పాల్గొంటారు.




# రోడ్డు పక్కన మర్రి చెట్టు ప్రమాదకరం



**వాస్తవం ఫర్టిలైజర్ సిటీ**

మున్సిపల్ కార్పొరేషన్ పరిధి 39 డివిజన్ శాంతినగర్. ఇంతకుముందు సెంటర్ లైటింగ్ లేదు కాబట్టి పెద్ద వెహికల్ సైడ్ కెళ్ళి పోయేది ఇప్పుడు సెంట్రల్ లైటింగ్ ఉంది మళ్లీ సెంటర్ లైటింగ్ మధ్యలో సేఫ్టీ గూడ వస్తుంది కాబట్టి మున్సిపల్ అధికారులు రాల చెట్టు తొలగించాలని రోడ్ వెంబడి.పోయే వాళ్లకు ప్రమాదం జరగకుండా పెద్ద వెహికల్ వచ్చేటప్పుడు సైడ్ వెహికల్ పోవాలంటే చెట్టుకు గుద్దుకుని ప్రమాదం ఉంది కాబట్టి వెంటనే మున్సిపల్ అధికారులు చెట్టు దగ్గర. ఎలక్ట్రికల్ పోలు చెట్టు కొమ్మలలో నుండిఎలక్ట్రికల్ వైర్లు కూడా ఉన్నాయి కాబట్టి వెంటనే విద్యుత్ అధికారులు మున్సిపాలిటీ అధికారులు జెయింట్ గా చెట్టు తొలగించాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# డీలర్లు నకిలీ విత్తనాలు అమ్మితే చర్యలు తప్పవు



**వాస్తవం:మాడుగుల**

మాడుగుల మండల పరిధిలోని మాడుగుల ఇర్విన్ గ్రామాల్లోని విత్తన అధికృత డీలర్ల షాపులను తనిఖీ చేయడం జరిగింది ఇందులో భాగంగా విత్తనాలకు సంబంధించిన ఇన్ వాయిస్ రిజిస్టర్లు బిల్లులు మొదలగునవి మండల వ్యవసాయ అధికారులు ఫర్టిలైజర్ షాపులను పరిశీలించరు బిల్లులపై రైతుల సంతకాలు పరిశీలించడం జరిగింది. విత్తన శాంపుల్ సేకరించరు విత్తనాలు అధిక ధరకు అమ్మ రాదని రైతులకు విధిగా బిల్లులు ఇవ్వాలని నకిలీ విత్తనాలు అమ్మినచో కఠిన చర్యలు తప్పవని డీలర్లను హెచ్చరించడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి అరుణకుమారి డీలర్లు రమేష్ జంగయ్య ధనుంజయ్ మర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.






# రైతులకు ఎరువుల కొరత

**వాస్తవం :హుస్నాబాద్**

హుస్నాబాద్ పట్టణం లో రైతులకు ఎరువుల కొరత ఉందని బిఆర్ యస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు.రైతులకు ఎరువుల కొరత లేకుండా చూడాలని ఆరోపించారు.రైతులకు సరిపడే ఎరువులు అందించకుంటే పోరాటం చేస్తామని అన్నారు.బి ఆర్ యస్ పార్టీ అధికార ప్రతినిధులు సూద్దల చంద్రయ్య, అయిలేని మల్లికార్జున రెడ్డి, ఖరీఫ్ సీజన్ లో రైతులకు ఎలాంటి ఎరువుల కొరత లేకుండా రాష్ట్ర ప్రభుత్వం చూడాలని బి ఆర్ యస్ పార్టీ కోరుతుందని అన్నారు. ఇప్పటికే దుక్కులు దున్నుకొని రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తున్నారు అని అన్నారు. మరోపక్క వరి నాట్లు కూడా వేయడానికి రైతులు సిద్ధంగా ఉన్నారు అని తెలిపారు. అందుకోసమే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం గతం లో పరిపాలన చేసినప్పుడు ఎరువుల కోసం ఎదురుచూపులు చూసిన దాఖలాలు ఉన్నాయని అన్నారు. ఎరువు ల దుకాణల ముందు ఉదయం సు%శీ%డే క్యూలైన్లు కట్టి రైతులు అలసిపోతున్నారని ఆ పరిస్థితి రాకుండా చూడాలని లేకుంటే బి ఆర్ యస్ రైతుల పక్షాన పోరాటం చేస్తాం అని తెలిపారు. అదేవిధంగా ఎరువుల దుకాణల లో ఎరువులు



బ్లాక్ చేయకుండా చూడాలని వ్యవసాయ శాఖ అధికారులను కోరుతున్నామన్నారు. అదేవిదంగా రైతులకు నకిలీ విత్తనాలు అమ్మి మోసం చేసే వారి పై చర్యలు తీసుకొవాల నీ ప్రభుత్వన్ని కోరుతున్నాం అన్నారు. ప్రతి సీజన్ లో ఎరువుల దుకాణలను వ్యవసాయ శాఖ అధికారులు తనిఖీ చేయాలి అన్నారు. ఈ విలేకరుల సమావేశం లో బి ఆర్ యస్ పార్టీ అధికార ప్రతినిధులు సూద్దాల చంద్రయ్య అయిలేని మల్లికార్జున రెడ్డి బి ఆర్ యస్ వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరం పల్లి పర్శరాములు పార్టీ నాయకులు పాకాల శ్యామ్ సుందర్ గౌడ్ భూక్యా రాజు నాయక్ పట్టణ బి ఆర్ యస్ యూత్ అధ్యక్షులు మేకల వికాస్ యాదవ్ జెరిపోతుల లక్ష్మన్ పాల్గొన్నారు.

# పెద్దాపూర్ గ్రామంలో బిజెపి ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం

**వాస్తవం, పెద్దపల్లి ఆర్సిబీ**

భారతీయ జనతా పార్టీ జూలపల్లి మండలం పెద్దాపూర్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ 11ఏళ్ల సుపరిపాలన, అమృత కాల్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు జూలపల్లి మండల అధ్యక్షుడు కొప్పుల మహేష్ ఆధ్వర్యంలో రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎలిగేడు మండలం ఇంచార్జ్ కంకణాల జ్యోతిబాసు హాజరు కావడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..నరేంద్ర మోడీ 11 సంవత్సరాల కాలంలో అనేక పథకాలు ద్వారా అన్ని వర్గాల ప్రజలకు ప్రభుత్వ పలాలను సమానంగా అందించి సుపరిపాలన చేశారని కొనియాడారు.గత 11ఏళ్ల కాలంలో అనేక అభివృద్ధి పనులు చేసి దేశాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేయడంతో పాటు ప్రజలకు అనేక పథకాలు అందించారని అందులో భాగంగా పేదలకు ఉచిత రేషన్,మహిళలల ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు ప్రతి ఇంటికి మరుగుదొడ్లు,ప్రతి ఊరికి విశాలమైన రోడ్లు,ప్రతి కూలికి ఉపాధిహామీ అందించడంతో పాటు రైతులకు పెట్టుబడి సాయం అందిస్తూ దేశప్రజలకు సూపరిపాలన అందించి ఈ యొక్క 11సంవత్సరాల కాలాన్ని అమృత కాలంగా మార్చారన్నారు.ఆపరేషన్ సింధూర్ పేరుతో అనేక సంవత్సరాలనుండి భరతదేశాన్ని పట్టి పీడిస్తున్న పాకిస్తాన్ ఉగ్రవాదంపై ఉక్కు పాదం మోపి పాకిస్తాన్ కి గట్టి



గుణపాఠం చెప్పి ప్రపంచ దేశాలకు భారతదేశం యొక్క సత్తా ఏంటో చూపించారని తెలియజేశారు.దేశ అభివృద్ధికి,జాతీయ భద్రతకు అవసరమైన అన్నిరకాల నిర్ణయాలను సమర్థవంతంగా అమలు చేస్తూ సమర్థవంతమైన నాయకుడిగా ప్రపంచ వ్యాప్తంగా పేరుప్రాఖ్యాతలు సంపాదించారని అన్నారు.ఈ సందర్భంగా ప్రతీ గ్రామంలో రచ్చ బండ అనే కార్యక్రమం నిర్వహించడం ద్వారా నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ప్రజలు ఇలాగే ఆదరించాలని రాబోయే కాలంలో తెలంగాణలో కూడా బిజెపి ప్రభుత్వాన్ని ఎన్నుకుని డబల్ ఇంజన్ సర్కారును ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు గుడిపాటి సంతోష్ రెడ్డి,బొజ్జ సంపత్,సంగెం వేణుగోపాల్,తీగల అశోక్, చిప్ప వెంకటేషం,బూత్ అధ్యక్షులు సంకెళ్ల నర్సయ్య,పెసరు రాజు, నాయకులు వెంకటనర్సయ్య మెంగు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# పట్టణాభివృద్ధికి ప్రతిఒక్కరి సహకారం అవసరం

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి

**వాస్తవం: పరకాల ఆర్ సి**

పట్టణ అభివృద్ధిలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం ఆయన పరకాల పట్టణంలో టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా సీఎంఎస్ గోదాం కాలనీ, యూనియన్ బ్యాంక్ ప్రాంతం, బస్టాండ్ పరిసర ప్రాంతాల్లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని ఆయన సమీక్షించారు. డీపీఆర్‌కు అనుగుణంగా పనులు సాగించాలంటూ అధికారులను ఆదేశించారు. “పరకాల మున్సిపాలిటిని సుందరీకరణతో పాటు అభివృద్ధిలో ముందు వరుసలో ఉంచేలా చర్యలు తీసుకోవాలి. పెండింగ్‌లో ఉన్న పనులను వేగంగా పూర్తిచేయాలి. కొత్త పనులను ప్రణాళికా బద్ధంగా ప్రారంభించాలి,” అని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మున్సిపాలిటీల అభివృద్ధికి పెద్దఎత్తున నిధులు కేటాయిస్తోందని, అధికారులు ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా క్షేత్రస్థాయిలో చురుకుగా పని చేయాలన్నారు.



# మునీర్ మెమోరియల్ ఉచిత వైద్య పరీక్షలు



వాస్తవం క్యాతన్ పల్లి జూన్ 26

కోల్ బెల్ట్ ప్రాంత సీనియర్ జర్నలిస్టు మునీర్ మెమోరియల్ ఉచిత మెగా వైద్య శిబిరం జూన్ 29 ఆదివారం రోజున రాష్ట్ర కార్మిక, గనుల శాఖ మంత్రి డాక్టర్ వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఆదేశాల మేరకు రామకృష్ణాపూర్ క్యాతనపల్లి మున్సిపాలిటీలోని అంగడి బజార్ దగ్గర గల సింగరేణి క్లబ్ లో నిర్వహిస్తున్నట్లు క్యాతనపల్లి మున్సిపల్ రెండవ వార్డు మాజీ కౌన్సిలర్ పుల్లూరు సుధాకర్ తెలిపారు. రామకృష్ణ పూర్ లోని సీనియర్ కాంగ్రెస్ నాయకులు రఘునాథరెడ్డి, పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, సీనియర్ నాయకులు ఒడ్నాల శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్, గాండ్ల సమ్మయ్య, నీలం శ్రీనివాస్ గౌడ్ ల సహకారంతో కరీంనగర్ లోని రెని సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్, మంచిర్యాల మెడిలైఫ్ హాస్పిటల్ డాక్టర్స్ చే ఉచితంగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించి గురువారం రోజున రామకృష్ణపూర్ క్లబ్ లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ మెగా వైద్య శిబిరంలో ఉచితంగా పరీక్షలు నిర్వహించి మందులు అందజేస్తారని తెలిపారు, 29 ఆదివారం రోజున ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు మెడికల్ క్యాంపు జరుగుతుందని ఇందులో ఎమర్జెన్సీ క్రిటికల్ కేర్, కార్డియాలజీ కార్డియో తొరసిక్ సర్జరీ, రోబోటిక్ సర్జరీ, పలమనాలజీ, జనరల్ మెడిసిన్, ఆర్థోపెడిక్, జాయింట్ రీప్లేస్మెంట్, స్పైన్ సర్జరీ, న్యూరాలజీ, న్యూరో సర్జరీ, గైనకాలజీ, మదర్ అండ్ చైల్డ్ కేర్, జనరల్ లాప్రోస్కోపిక్ సర్జరీ, యూరాలజీ, జనరల్ మెడిసిన్ మొదలగు సూపర్ స్పెషాలిటీ డాక్టర్స్ చే పరీక్షలు నిర్వహించబడును అని తెలిపారు. ఈ ప్రాంత ప్రజలు ఉచిత మెడికల్ క్యాంపు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో రెని హాస్పిటల్ జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, మార్కెటింగ్ మేనేజర్ అభిలాష్ రెడ్డి, వసీముద్దీన్, శంకర్, పాషా, సారయ్య, రాజేందర్, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టులు





హుస్నాబాద్‌లో జర్నలిస్టులకు రెండో విడత ఇండ్ల స్థలాలు ఎప్పుడు?

వాస్తవం: హుస్నాబాద్

సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ కేంద్రంలో మొదటి విడత జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కు ప్రోసిడింగ్ కాపీలను స్థానిక ఎమ్మెల్యే , మంత్రి పొన్నం ప్రభాకర్ అందజేసిన విషయం తెలిసిందే రెండవ విడుతలో వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు ఇవ్వాలని జర్నలిస్టులు ఆర్డీవోకు,దరఖాస్తులు పెట్టుకున్నారు.వాటిని తహసీల్దారికి పంపివ్వడం జరిగింది. ఇంతవరకు వర్కింగ్ జర్నలిస్టుల రెండవ విడత ఇండ్ల స్థలాల పైన ఇంతవరకుఎలాంటిగా నిర్ణయం తీసుకోలేదు, ఈ యొక్క లిస్టు స్థానిక ఎమ్మెల్యే అయినటువంటి రాష్ట్రమంత్రి పొన్నం ప్రభాకర్ దగ్గర ఆగిపోయిందా? లేదా కార్యాలయంలో చెక్కర్లు కొడుతుందా అర్థం కాకుండా ఉంది జర్నలిస్టులేమో ఇండ్ల స్థలాల కోసం వేచి చూస్తున్నారు. ఈ ఇండ్ల స్థలాల పైన ఎలాంటి నిర్ణయము లేదు, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటయి దాదాపు ఏడాదిన్నర కావస్తోంది, జర్నలిస్టులు మళ్లీ ఎమ్మెల్యే ఎన్నికల వరకు ఆగల్సిందేనా, అప్పటికైనా ఇండ్ల స్థలాలు వచ్చేనా, జర్నలిస్టుల ఆశలు అడియాశ లేనా, జర్నలిస్టులకు కనీసం ఇందిరమ్మ ఇండ్లు అయినా ఇవ్వచ్చు కదా,జర్నలిస్టులను దృష్టిలో పెట్టుకొని స్థానిక ఎమ్మెల్యే ఇండ్ల స్థలాలు ఇవ్వాలని వర్కింగ్ జర్నలిస్ట్ చింతకింది సింగరయ్య, బొద్దుల శ్రీనివాస్ జర్నలిస్టుల పక్షాన మంత్రి ని అధికారులను కోరుచున్నారు.

## సంస్థాగత ఎన్నికల సన్నహాక సమావేశంలో పాల్గొన్న

# టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు



వాస్తవం:రామగిరి

గురువారం సాయంత్రం రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు ఎమ్మెల్యే క్యాంప్ ఆవరణలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ సంస్థాగత ఎన్నికల సన్నాహక సమావేశం మంథని నియోజకవర్గంలోని పాలకుర్తి,కమాన్ పూర్,రామగిరి మండలాలకు చెందిన మండల అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు,నామినేటెడ్ పదవుల ఆశవాహుల నుండి దరఖాస్తులు స్వీకరించుట కార్యక్రమములో పాల్గొన్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు,ఆజ్మతుల్లా హుస్సేన్,చైర్మన్ తెలంగాణ వక్ఫ్ బోర్డు,టీపీసీసీ పరిశీలకులు,సంగీతం శ్రీనివాస్ టిపిసిసి పరిశీలకులు.పాలకుర్తి,కమాన్ పూర్,రామగిరి మండలాలకు చెందిన మండల అధ్యక్షులు,గ్రామ శాఖ అధ్యక్షులు, నామినేటెడ్ పదవుల ఆశవాహుల నుండి దరఖాస్తులు స్వీకరించిన టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీను బాబు,ఆజ్మతుల్లా హుస్సేన్ చైర్మన్ తెలంగాణ వక్ఫ్ బోర్డు,టీపీసీసీ పరిశీలకులు,సంగీతం శ్రీనివాస్ టిపిసిసి పరిశీలకులు.టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీను బాబు మాట్లాడుతూ,పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే కార్యాచరణలో భాగంగా మండల స్థాయి నుంచి పీసీసీ దాకా కార్యవర్గాలను ఏర్పాటు చేస్తుంది.పార్టీ సంస్థాగత నిర్మాణంలో చిత్తశుద్ధితో పని చేయాలని సూచించారు.త్వరలోనే స్థానిక ఎన్నికలు జరగబోతున్నాయని,వేలాది మంది కార్యకర్తలకు పదవులు దక్కే అవకాశం ఉందన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ పథకాల అమలును ప్రజల్లోకి బలంగా తీసుకవెళ్ళాలనీ అన్నారు.

# డ్రాయింగ్ పోటీలలో ప్రథమ స్థానంలో వాణి నికేతన్ విద్యార్థిని



వాస్తవం ఇల్లంతకుంట :

మాదకద్రవ్యాల నివారణ వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన డ్రాయింగ్ పోటీలలో గోకులకొండ హారిక ప్రథమ స్థానంలో నిలిచింది. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో మండల కేంద్రంలోని వాణి నికేతన్ హైస్కూల్లో 9వ తరగతి చదువుతున్న వెంకట్రావు పల్లె గ్రామానికి చెందిన హారిక అత్యుత్తమ ప్రతిభ కనబరిచింది. జిల్లా కేంద్రంలో గురువారం జరిగిన కార్యక్రమంలో కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ మహేష్ బిగితే చేతుల మీదుగా అవార్డును అందుకుంది. ఈ సందర్భంగా హారిక కు ఇల్లంతకుంట ఎస్సై సిరిసిల్ల అశోక్, పాఠశాల కరస్పాండెంట్ తూముకుంట శ్రీనివాస్ రెడ్డి, ప్రిన్సిపల్ శ్రీ నిధులతోపాటు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.


# డ్రైనేజీ సమస్యలు పరిష్కరించాలని వినతి



వాస్తవం: రాజేంద్రనగర్.

స్థానికంగా నెలకొన్న డ్రైనేజీ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ జలమండలి జీఎం కు వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు. గురువారం అత్తాపూర్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు వనం శ్రీరాంరెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు జీఎం సాయిలక్ష్మిని కలిసి తమ సమస్యలను విన్నవించుకున్నారు. ఈ సందర్భంగా వనం శ్రీరామ్ రెడ్డి మాట్లాడుతూ అత్తాపూర్ డివిజన్లోని శివాజీ నగర్లో డ్రైనేజీ సమస్యలతో స్థానికులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్నారు. వర్షాకాలం నేపథ్యంలో డివిజన్ పరిధిలో ముందస్తు చర్యలు చేపట్టి డ్రైనేజీ సమస్యలు తలెత్తకుండా చూడాలని అధికారులను కోరామన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని జలమండలి అధికారులకు వినతి పత్రం అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంగి శ్రీనివాస్, శివకుమార్, శంకర్, విశ్వనాథ్, మారుతీరావు, సంధ్య, రాములమ్మ, విజయ్ పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ తండ్రి మృతి



పలువురు నాయకుల పరామర్శ

వాస్తవం:రామగిరి

రామగిరి మండలం రత్నాపూర్ మాజీ సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తండ్రి కొండు సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు.ఆర్జీ-3 ఏఐటీయూసీ సెక్రటరీ ఏం.ఆర్.సీ రెడ్డి,ఓసీపీ-2 హెడ్ ఓవర్ మెన్ బత్తుల రమేష్,స్థానిక నాయకులు వేముల రాజు,రాంనగర్ కుమ్మరి ఓదేలు,అమరగొండ శ్రీనివాస్,ఆకుల రమేష్ తదితరులు కరీంనగర్ లో వారి కుటుంబాన్ని పరామర్శించారు.

# అరవై వసంతాల జగిత్యాల కళాశాల




ఒక వ్యక్తికైనా, వ్యవస్థకైనా జన్మదినం జరుపుకోవడానికి ఆ జన్మకు ఒక 'చరిత్ర' ఉండాలి. అలాంటి చరిత్ర గల కళాశాల జగిత్యాల కళాశాల (ఎస్.కె.ఎన్.ఆర్. గవర్నమెంట్ ఆర్ట్స్ %డ% సైన్స్ కళాశాల). అది ఇప్పుడు 60 ఏళ్లు పూర్తి చేసుకుంది.

1965లో ఒక జూనియర్ కాలేజీ ఆవరణలోని రేకుల గదులలో డిగ్రీ కాలేజీగా ప్రారంభమైన కళాశాల అది. దాని గుర్తింపు కోసం ఉస్మానియా యూనివర్సిటీ ప్రముఖులతో ఒక 'కమిషన్' నియమించింది. వారితోపాటు పీవీ నరసింహారావు కూడా వచ్చారు. కమిషన్ సభ్యులు ఆవరణ చూసి నవ్వుతూ ముక్కుమీద వేలు వేసుకొని "ఇక్కడ డిగ్రీ కాలేజీ స్థాపిస్తారా, ఇంత తక్కువ వసతులతో" అన్నారు. దానికి పీవీ "తెలంగాణలో కాలేజీలన్నీ కూడా ఈ విధంగానే ప్రారంభమవుతున్నాయి, పెట్టుబడులు చేతకాక" అని జవాబిస్తూ "కరీంనగర్‌లో కూడా ఇలాంటి కాలేజే ఒక గోదాంలో స్థాపించాం. మామూలుగానే స్థాపించాం, కాని అది ఇప్పుడు 'గైర్ మామూల్' కాలేజీగా పేరుప్రతిష్ఠలు తెచ్చుకుంది... విశ్వనాథ సత్యనారాయణ, ఐ.వి.చలపతిరావు, ఎస్.ఎస్. బార్లింగే, వెల్చాల కొండలరావు వంటి పరిపాలకుల, అధ్యాపకుల వల్ల ఈ కళాశాల కూడా అలాగే పేరు తెచ్చుకుంటుంది, మీరు చూడండి! దీని వెనకాల కె.లక్ష్మీనరసింహారావు, వి.జగపతిరావు లాంటి దిగ్గజాలున్నారు, నేనూ ఉన్నాను" అని నొక్కి వక్కాణించారు. అది అలాగే పేరు తెచ్చుకుంది. దానికంటూ ఒక చరిత్ర సృష్టించుకుంది.

అనతికాలంలోనే ఆ కాలేజీ తగినన్ని వసతి సౌకర్యాలు సమకూర్చుకుంది. అంతకంటే మిన్నగా మంచి అధ్యాపకులు కూడా సమకూరారు. దాంతో దానికి మంచి కీర్తి లభించింది. విద్యార్థులకు, స్థానికులకు తృప్తి కలిగింది. ఎంత కీర్తి కలిగిందంటే కళాశాల జరుపుకునే కార్యక్రమాలకు స్థానికులైన ముఖ్యులు వచ్చి కూర్చొని, సరదాగా సాహిత్య, సాంస్కృతిక, విద్యా విషయక ఉపన్యాసాలు, చర్చాగోష్ఠులు వినేవారు. ఆ కళాశాలలో సదస్సులది, ఉపన్యాసాలది, గోష్ఠులది ప్రత్యేకత. ఎక్కడెక్కడి నుంచో వక్తలు వచ్చి మాట్లాడేవారు. విశ్వనాథ సత్యనారాయణ రాకవల్ల కరీంనగరానికి ఎలాంటి సాహిత్య సారస్వత వాతావరణం ఏర్పడిందో, అలాంటి వాతావరణం జగిత్యాల కళాశాల వల్ల జగిత్యాలకు ఏర్పడింది. ఆనాటి రోజుల గురించి అక్కడివారు ఇప్పటికీ చెప్పుకుంటుంటారు.

జగిత్యాల కళాశాల స్థాపనకు పూర్వం దాని పరిసర ప్రాంత విద్యాలయాలకు అంత క్రమశిక్షణ, ప్రతిష్ఠ ఉండేవి కాదు. ఆ కళాశాల స్థాపనతో అవన్నీ మారిపోయాయి. దానికి కారణం ప్రిన్సిపల్ కొండలరావు పరిపాలనా దక్షత. వారి పరిపాలన, క్రమశిక్షణ వల్ల కళాశాలలోని పాఠ్య, పాఠ్యేతర కార్యక్రమాలు పకడ్బందీగా జరిగేవి. జగిత్యాలలోనే కాక కరీంనగర్ జిల్లాలోనూ, హైదరాబాదులో కూడా ఆ కళాశాల పేరుప్రతిష్ఠలు గడించింది. కారణం ఆ కళాశాలలో మంచి ఫలితాలు వచ్చేవి. ఈ కళాశాలలో చదివిన వారిలో జయప్రకాశ్, కదారు వీరారెడ్డి, అనుమాండ్ల భూమయ్య, మంగేరి రాజేందర్ (జింబో), గండ్ర లక్ష్మణరావు, డా. బి. నరేందర్‌రావు వంటివారు ఉన్నారు. చెప్పుకోదగిన అధ్యాపకులలో కోవెల సంపత్కుమారాచార్య, రాజిరెడ్డి, రామ్‌నారాయణ్, అప్పయ్యశాస్త్రి, వెంకటరావు, వెంకటరెడ్డి, ఎం.రాంచంద్రరావు వంటివారు ఎందరో ఉన్నారు.

ఆ రోజులలో జగిత్యాల కళాశాల గ్రంథాలయం ఎంతో ప్రసిద్ధి గాంచింది. ఒక విశ్వవిద్యాలయానికి సరిపోయేన్ని పత్రికలు, పఠనా సామగ్రి అందులో ఉండేది. ఆనాటి ఐఏఎస్ అధికారి వైద్యనాథ్ అయ్యర్ ఆ కళాశాల లైబ్రరీకి వచ్చి పుస్తకాలు, పత్రికలు చదివి సంబరపడి 'ఇక్కడ ఇంత మంచి గ్రంథాలయమా?' అని ఆశ్చర్యపోయారు. గున్నార్ మెరిడల్ రచించిన 'ఏషియన్ డ్రామా' అనే అత్యాధునిక పుస్తకం ఆ రోజులలోనే అక్కడ లభించేది. జగిత్యాల కళాశాల గ్రంథాలయ సౌకర్యాలను చూసి ఇతర కళాశాలలు తమ గ్రంథాలయాలను అభివృద్ధి చేసుకున్నాయి.

మరి అలాంటి చరిత్ర ఉన్న కళాశాల... జగిత్యాల కళాశాల! 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ఆ కళాశాల జన్మదినోత్సవం జరుపుకుంటే అది స్ఫూర్తిదాయకమవుతుంది. ఒకప్పటి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో స్థాపించిన కళాశాలకు, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఒక ఉత్సవం జరపడానికి నిర్ణయం తీసుకోవాలని పూర్వ విద్యార్థుల తరఫున రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను.




## సీఎం సహాయ నిధి
# చెక్కుల పంపిణీ



**వాస్తవం మద్దిరాల జూన్ 26**

మద్దిరాల మండల కేంద్రంలో మద్దిరాల గ్రామానికి చెందిన ఆలకుంట్ల శోభకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి రూ.28 వేల చెక్కును తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశానుసారం మద్దిరాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కల అవిలమల్లు వారికి చెక్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం ప్రజల ఆరోగ్యానికి ఎంతో ఆసరాగా నిలుస్తుందని, ఈ పథకం ద్వారా ప్రజలు అనారోగ్యాల పాలైతే ఆస్పత్రి ఖర్చులకు ఎంతో మేలు చేస్తుందని తెలిపారు.లబ్ధిదారులు మాట్లాడుతూ నాకు సిఎంఆర్ఎఫ్ చెక్కు ఇప్పించుటకు సహకరించిన మద్దిరాల కాంగ్రెస్ పార్టీ నాయకులకు చామకూరి శ్రీనివాస్ కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మార్త కృష్ణమూర్తి,మండల ప్రధాన కార్యదర్శి కసనబోయిన లింగయ్య, మండల సేవాదళ్ అధ్యక్షులు వల్లపు రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు నలమాస ఉపేందర్, యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ దండంపల్లి ఉమేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు బొబ్బిలి సిల్వా కుమార్,గొలుసుల ఉపేందర్,బత్తుల అవిలయ్య,రమేష్, మేడుదుల మహేష్,లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లద్నాపూర్ యువ కరాటే ప్లేయర్
# పొట్ల శ్రీవన్ కుమార్



**బ్లాక్ బెల్ట్ జాతీయ స్థాయి ప్రతిభ**

**వాస్తవం:రామగిరి**

పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లోని లద్నాపూర్ గ్రామానికి చెందిన పొట్ల శ్రీవన్ కుమార్ ఈ నెల హైదరాబాద్ లో కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించి గ్రామానికి గర్వకారణంగా నిలిచారు.తను ఇప్పటికే జాతీయ స్థాయి కరాటే క్రీడాకారుడుగా తన ప్రతిభను నిరూపించుకున్నారు. ఈ విజయానికి అతని గురువు నాగరాజు మాస్టర్ నుండి సంవత్సరాల పాటు తీసుకున్న కఠినమైన శిక్షణ ప్రేరణగా నిలిచినది.శ్రీవన్ కుమార్ ఇప్పటికే ఎస్ జి ఎఫ్ ఐ స్టేట్ గోల్డ్ మెడలిస్ట్ తెలంగాణను రాష్ట్ర స్థాయిలో ప్రాతినిధ్యం వహించారు.అలాగే జాతీయ స్థాయి టోర్నమెంట్లలో కూడా తన కుదురైన పోరాటంతో మెరిశారు.ఈ సందర్భంగా శ్రీవన్ మాట్లాడుతూ బ్లాక్ బెల్ట్ సాధించటం తన జీవితంలో ఒక గొప్ప మైలురాయి అని తన లక్ష్యం అంతర్జాతీయ స్థాయిలో భారత్‌కు పేరు తీసుకురావటం.తమ గ్రామం లాంటి ప్రాంతాల నుంచి కూడా చాంపియన్స్ రావచ్చు అని తన విజయంతో నిరూపించాలనుకుంటున్నాను అని అన్నారు.శ్రీవన్ విజయంతో లద్నాపూర్ గ్రామం నిండా ఆనందోత్సాహ వాతావరణం నెలకొన్నది. క్రీడల పై ఆసక్తి కలిగిన యువతకు ఇది గొప్ప ప్రేరణగా నిలుస్తున్నది.